

సబ్సిడీపై చౌకదుకాణాల్లో గోధుమపిండి పంపిణీ

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ కింద చౌకదుకాణాల ద్వారా కిలో రూ.20 తో గోధుమ పిండి పంపిణీ చేస్తోందని జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ నారప రెడ్డి మౌర్య పేర్కొన్నారు. శుక్రవారం తిరుపతి నగరం గిరిపురానికి చెందిన చౌకదుకాణం షాపు నంబర్ 9లో సబ్సిడీపై గోదుమపిండిని లబ్దిదారులకు స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఒ శ్రీనివాసరాజు పాల్గొన్నారు. తిరుపతి పట్టణానికి 50 టన్నుల గోదుమపిండి సరఫరా అయ్యిందని తెలిపారు. పట్టణంలోని 102 చౌక దుకాణాల పరిధిలోని 62వేల రేషన్‌కార్డుదారులకు ఈ గోదుమపిండి అందజేస్తామన్నారు.



ప్రమాదకరమైన కాల్వ దాటలేక...

రెండు నెలలుగా బడికి దూరం

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ

ఆ పిల్లలు బడికి వెళ్లాలంటే ప్రమాదకరమైన కాల్వ దాటాలి.. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా పిల్లల ప్రాణాలకు ప్రమాదం.. దీంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు తమ పిల్లలను బడికి పంపడమే మానేశారు. పిచ్చిగుంట కాలనీకి చెందిన 25 మంది విద్యార్థులు నాలుగైదు నెలలుగా బడికి రాకపోవడంతో ఎంఇఒ రవీంద్రనాథ్ శుక్రవారం కాలనీకి వెళ్లి పిల్లల తల్లిదండ్రులకు నచ్చజెప్పారు. కాల్వపై పైపులు వేసి పిల్లలకు ప్రమాదం లేకుండా చేస్తానని హామీ ఇచ్చారు. వివరాలిలా ఉన్నాయి.

మండలంలోని గోవిందప్పనాయుడు కండ్రిగ పంచాయతీలో ఉండే ఎంపి పాఠశాలలో ఐదుగురు పిల్లలు మాత్రమే చదువుతున్నారు. గతంలో ఈ పాఠశాలకు పిచ్చిగుంట కాలనీకి చెందిన 25 మంది విద్యార్థులు పాఠశాలకు వస్తూ ఉండేవారు. అయితే ఈ మధ్య కురిసిన భారీ వర్షాలకు కాల్వ దాటి బడికి వెళ్లడం ఇబ్బందిగా మారడంతో ఇళ్ల వద్దనే ఉంటున్నారు. పాఠశాలకు పంపిస్తే మధ్యలో ఏమైనా జరిగితే ఎవరు బాధ్యులని తల్లిదండ్రులు వాపోతున్నారు. విషయం తెలుసుకున్న మండల విద్యాశాఖ అధికారి రవీంద్రనాథ్ పిచ్చిగుంట కాలనీకి చేరుకుని పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడి చిన్న కాల్వవల్ల 25 మంది పిల్లల భవిష్యత్ పాడవుతుందని, తాను పై అధికారులతో మాట్లాడి కాల్వపై పైపులు నిర్మించి పిల్లల రాకపోకలకు అంతరాయం కలగకుండా చేస్తానని హామీ ఇచ్చారు. పిల్లల బంగారు భవిష్యత్‌కు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకుంటానని భరోసా ఇచ్చారు. ప్రధానోపాధ్యాయులు సుబ్రమణ్యం ఈ విషయమై ఉన్నతాధికారులకు తెలియజేసి, పిల్లల భవిష్యత్‌కు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాల్సి ఉంది.


పిచ్చిగుంట కాలనీలో ఎంఇఒ పర్యటించి తల్లిదండ్రులకు నచ్చజెబుతున్న దృశ్యం

ఆధునిక అకాడమీకి భూమిపూజ

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

తిరుపతిలోని శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ ప్రాంగణంలో జాతీయ స్థాయి ప్రమాణాలతో నిర్మించనున్న అత్యాధునిక వెయిట్ లిఫ్టింగ్ హాల్, క్రీడాకారుల కోసం వసతి గ హం నిర్మాణానికి శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు శుక్రవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివ ద్ధిని ముఖ్య లక్ష్యంగా తీసుకొని ముందుకు సాగుతోందని తెలిపారు. ఆ దిశగా దేశంలో క్రీడా శిక్షణకు పేరుగాంచిన పటియాలా తరువాత, తిరుపతిలోనే అత్యాధునిక మౌలిక సదుపాయాలతో సుమారు రూ. 5 కోట్ల వ్యయంతో ఈ క్రీడా అకాడమీని నిర్మించనున్నట్లు వివరించారు. ఈ అకాడమీ క్రీడాకారులకు సమగ్ర శిక్షణ అందించే కేంద్రంగా రూపుదిద్దుకోనుందని పేర్కొన్నారు. ఈ అకాడమీలో మొత్తం 200 మంది క్రీడాకారులకు సౌకర్యవంతంగా వసతి కల్పించే రెసిడెన్షియల్ హాస్టల్‌ను ఏర్పాటు చేయడం, 80 మంది క్రీడాకారులకు అనుకూలంగా జాతీయ స్థాయి ప్రమాణాలతో వెయిట్ లిఫ్టింగ్ హాల్‌తో పాటు జిమ్నాస్టిక్స్ హాల్‌ను ఏర్పాటు చేయనున్నారు. అదేవిధంగా 150 మంది క్రీడాకారులు ఒకేసారి సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించుకునే విధంగా విశాలమైన మీటింగ్ హాల్‌ను నిర్మించనున్నారు. రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారిణి, ఒలింపియన్ కరణం మల్లేశ్వరిని ఆదర్శంగా తీసుకొని రాష్ట్రంలోని యువ వైట్ లిఫ్టింగ్ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో రాణించాలని శాప్ చైర్మన్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ తోట వాసు పాల్గొన్నారు.

ఫిల్మ్ సొసైటీ నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

తిరుపతి ఎస్బిఐ కాలనీలోని కార్యాలయంలో ఫిలిమ్స్ సొసైటీ వారి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఇన్స్టిట్యూట్ ఆఫ్ పారామెడికల్ సైన్స్ అధినేత ఎలమంచిలి ప్రవీణ్ హాజరై మాట్లాడుతూ తిరుపతి ఫిలిం సొసైటీ నుండి ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ గా ఎంపిక చేయాలని ఆకాంక్షించారు. అనంతరం అందరికీ నూతన శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేసి తిరుపతి ఫిలిం సొసైటీ చైర్మన్ ఎం.వేణుగోపాల్ రెడ్డిని, అధ్యక్షులు వైయస్ బాబుని దుశ్శాలువతో సత్కరించి మెమెంటోలు అందించారు. ప్రధాన కార్యదర్శి సిఆర్. శేషగిరిరావు, కోశాధికారి బుచ్చిబాబు, కాసారం హరీష్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీఎస్పీడీసీఎల్‌లో 46 మందికి ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

ఏపీ ఎస్పీడీసీఎల్ లో 46 మంది ఉద్యోగులకు ఉద్యోగోన్నతి కల్పిస్తూ ఆ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఏపీ ఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సూపరింటెండింగ్ ఇంజనీరుగా విధులు నిర్వహిస్తున్న ఎం. కృష్ణారెడ్డికి చీఫ్ జనరల్ మేనేజర్ (ఆపరేషన్స్) గానూ, శ్రీసత్యసాయి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న కే.సంపత్ కుమార్ కు చీఫ్ జనరల్ మేనేజర్ (క్వాలిటీ కంట్రోల్ అండ్ ప్లానింగ్) గానూ ఉద్యోగోన్నతి కల్పించారు. అదేవిధంగా తిరుపతి సర్కిల్ ఎంఆర్‌టి విభాగపు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా విధులు నిర్వహిస్తున్న పి. రవికుమార్ కు సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎంక్వైరీ అండ్ అసెస్మెంట్) గా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నెల్లూరు సర్కిల్లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న కె. వెంకట పవన్ కుమార్‌కు తిరుపతి ఎంఆర్ టి విభాగపు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా పదోన్నతి కల్పించారు. వీరితోపాటు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుగా విధులు నిర్వహిస్తున్న సి. హరి ప్రసాద్, సి.విజయ వెంకటేష్ లకు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు గానూ, జూనియర్ ఇంజనీర్ స్థాయి నుంచి అసిస్టెంట్ ఇంజనీర్లుగా 28 మందికి, గ్రాడ్యుయేట్ జూనియర్ ఇంజనీర్ నుంచి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుగా ఆరుగురికి, జూనియర్ పర్సనల్ ఆఫీసర్ నుంచి పర్సనల్ ఆఫీసర్లుగా నలుగురికి, జూనియర్ అసిస్టెంట్ నుంచి సీనియర్ అసిస్టెంట్లుగా ఇద్దరికి పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.



నేడు పలు ప్రాంతల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి- తిరుపతి సిటీ

తిరుపతి పరిధిలో ఆర్‌డిఒ సబ్ స్టేషన్ పనుల కారణంగా శనివారం బైరాగిపట్టెడ, నెహ్రూవీధి, ఈఎస్ఐ, ఆర్‌సి రోడ్డు, ఎంకె నాయుడు ఫీడ్ కింద వచ్చే సర్వీసులకు సరఫరా ఉండదు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించాలని విద్యుత్ ఇఇ సి.గంగాధరరెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

ధాన్యం కనీస మద్దతు ధర క్వింటాకు రూ.2,389 : కలెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

రాష్ట్ర పౌర సరఫరా శాఖ ద్వారా తిరుపతి జిల్లాలో ఖరీఫ్ 2025-26 సీజన్ కు సంబంధించి ధాన్యం సేకరణకు చర్యలు ప్రారంభించామని కలెక్టర్ డా.ఎస్. వేంకటేశ్వర్ అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం జిల్లాలో ఖరీఫ్ 2025-26 ధాన్యం కొనుగోలు ముందస్తు ఏర్పాట్ల సంసిద్ధత పై జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో సమీక్ష నిర్వహించగా, ఈ సమీక్షా సమావేశంలో జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య, జిల్లా ప్రొక్యూర్మెంట్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో 1,30,350 ఎకరాలలో సుమారు 5.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని, పండించిన చివరి ధాన్యం గింజ వరకు పంటను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. పంట కొనుగోలుకు సంబంధించి గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2,389/-, సాధారణ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2,369/-గా నిర్ణయించినట్లు తెలిపారు. జనవరి మూడవ వారం లోపు ఈ- క్రాప్ బుకింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ, అగ్రికల్చరల్ మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరకు ఏ రైతు కూడా ధాన్యం విక్రయించే పరిస్థితి రాకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పౌర సరఫరాల అధికారి శ్రీనివాస రాజు, వ్యవసాయ శాఖ అధికారి ప్రసాద్ రావు పాల్గొన్నారు.

గ్రంథాలయ చైర్మన్‌కు ఘన సత్కారం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి ఇటీవలే ఉమ్మడి జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్‌గా నియమితులైన టిడిపి సీనియర్ నేత రెడ్డి వారి గురువారెడ్డిని శ్రీకాళహస్తి ప్రాంత గ్రంథాలయ శాఖాధికారులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం, శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీకాళహస్తి ప్రాంతంలోని గ్రంథాలయాల అభివృద్ధికి తమ వంతు మద్దతివ్వాలని విజ్ఞప్తి చేశారు. చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆర్.వి.ఆర్.ఎస్.ఎస్.శర్మ, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ ఆచార్, జూనియర్ అసిస్టెంట్ మునీంద్ర, తొట్టంబేడు గ్రంథాలయాధికారి ఎ.హరిక్రిష్ణ పాల్గొన్నారు.

స్విమ్స్‌కు కేంద్ర ప్రభుత్వ నిధుల మంజూరు

ప్రజాశక్తి- తిరుపతి సిటీ

స్విమ్స్‌కు ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ పథకం కింద మైక్రోబయాలజీ విభాగం ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ద్వారా ఐఆర్డిఎల్ ల్యాబ్ నిమిత్తం 8 కోట్ల 55 లక్షల 622వేల 170 రూపాయల నిధులను మంజూరు చేశారు. మైక్రోబయాలజీ విభాగాధిపతి డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ... ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ఆరోగ్య పరిశోధన విభాగం ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ద్వారా స్విమ్స్ మైక్రోబయాలజీ విభాగానికి పరిశోధన పథకానికి ప్రథమ సంవత్సర కాలపు గ్రాంట్ ఈ నిధులను వెచ్చిస్తామని తెలిపారు. స్విమ్స్ సంచాలకులు డాక్టర్ ఆర్‌వి కుమార్ మాట్లాడుతూ ఈ పథకం ద్వారా కేటాయించిన నిధులు అంటువ్యాధి నిర్ధారణ, పరిశోధన కోసం, ఐఆర్‌డిఎల్ ల్యాబ్ మరింత బలోపేతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మైక్రోబయాలజీ వైద్యులు ప్రొఫెసర్ డాక్టర్ జయప్రద, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రామక్రిష్ణ పాల్గొన్నారు.

విశాఖలో బహిరంగసభను జయప్రదం చేయాలని సిఐటియు ర్యాలీ

ప్రజాశక్తి - వెంకటగిరి టౌన్

విశాఖలో ఈ నెల 4న జరగనున్న సిఐటియు భారీ బహిరంగసభను జయప్రదం చేయాలని, జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో హాజరు కావాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ సిఐటియు కార్యదర్శి వడ్డిపల్లి చెంగయ్య అన్నారు. డిసెంబర్ 31 నుచి విశాఖనగరంలో సిఐటియు అఖిల భారత మహాసభలు జరుగుతున్నాయన్నారు. వెంకటగిరి పురవీధుల్లో బైక్‌ర్యాలీ నిర్వహించారు. సిఐటియు నాయకులు సుబ్బయ్య, ప్రసాద్, పెంచలయ్య, రమణయ్య, బాలయ్య, నారాయణ, దొరబాబు, ఇందిరమ్మ పాల్గొన్నారు.

మాకు ప్రొసీడింగ్స్ ఇచ్చి న్యాయం చేయండి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

గడిచిన ఆరు దశాబ్దాల కాలంగా తిరుపతి అర్బన్ మండలం శెట్టిపల్లి గ్రామ రెవెన్యూ లెక్క దాఖలలో ఎ2.36 సెంట్ల భూమిని వారసత్వంగా పొంది ఉన్నామని, ప్రభుత్వం చేపట్టిన ల్యాండ్ పూలింగ్ ద్వారా తమ వాటాకు సంబంధించిన 30 శాతం భూ పరిహారం ప్రొసీడింగ్స్ ఇచ్చి తమను ఆదుకొని న్యాయం చేయాలని శెట్టిపల్లి గ్రామానికి చెందిన వాసు ఆయన కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ల్యాండ్ పూలింగ్ చేపట్టిన సమయంలో తమ వద్ద ఉన్న రికార్డులతో పాటుగా ల్యాండ్ పూలింగ్ కు అంగీకారం తెలుపుతూ అఫిడవిట్లు దాఖలు చేయడం జరిగిందన్నారు. అటు తర్వాత ఐదేళ్లుగా ప్రొసిడింగ్ కాపీల కోసం రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతున్నామని, ఇప్పటికైనా అధికారులు తమపై దయవుంచి తమకు రావలసిన భూ పరిహారానికి సంబంధించిన ప్రొసీడింగ్స్ ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మునిరాజా, వెంకటరత్నం, వసంత పాల్గొన్నారు.

తోపులాటల్లేవ్..ఆందోళనల్లేవ్..!

ప్రశాంతంగా వైకుంఠ ద్వార దర్శనాలు

ప్రజాశక్తి - తిరుమల

వైకుంఠ ఏకాదశి, ద్వాదశి, జనవరి ఒకటి సందర్భంగా తిరుమలకు భక్తులు పోటెత్తారు. అయితే గంటల తరబడి క్యూలైన్లలో నిరీక్షణకు అధికారులు తెరదించారు.ఆధునిక సాంకేతికతను ఉపయోగించి పక్కా ప్రణాళికతో టీటీడీ చేసిన ఏర్పాట్లు సక్సెస్ అయ్యాయి. రికార్డు స్థాయిలో భక్తులు తరలివచ్చినా ఎక్కడా తోపులాటలు, గంటల తరబడి వేచిచూసే ఇబ్బందులు లేకుండా దర్శనం లభించింది. ఏఐ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తూ సిబ్బందికి దిశానిర్దేశం చేయడం వల్లే ఇది సాధ్యమైందని టీటీడీ అధికారులు వెల్లడించారు. సుమారు 70 వేలమంది భక్తులు దర్శనానికి వస్తారని అంచనా వేసిన టీటీడీ అందుకు తగ్గట్టుగా స్లాట్ విధానాన్ని అమలు చేసింది. ఎక్కడ రిపోర్ట్ చేయాలి? ఏ సమయానికి రావాలి? అనే సమాచారాన్ని భక్తులకు ముందే మెసేజ్‌లు పంపించింది. దీంతో వైకుంఠ ఏకాదశి రోజు రికార్డు స్థాయిలో 67వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా.. మరుసటి రోజు అదే స్థాయిలో భక్తులకు దర్శన భాగ్యం కలిగింది. ఇంత పెద్దసంఖ్యలో భక్తులు వచ్చినా స్లాట్ విధానం అద్భుతంగా పనిచేసింది. 98 శాతం మంది భక్తులు కేటాయించిన స్లాట్ సమయానికే రిపోర్ట్ చేశారు. నాలుగు గంటలకు మించి క్యూలైన్లో వేచి ఉండాల్సిన అవసరం రాలేదు. చాలామందికి గంటన్నర నుంచి రెండు గంటల్లోనే దర్శనం పూర్తయింది. ఒకేచోట రద్దీ ఏర్పడకుండా మూడు వేర్వేరు ప్రాంతాల్లో రిపోర్టింగ్ పాయింట్లను ఏర్పాటు చేయడంతో క్యూలైన్ల నిర్వహణ సులభమైంది. టికెట్ జారీ దగ్గరి నుంచి లగేజ్ డిపాజిట్, బాడీ స్కానింగ్, దర్శనం పూర్తయ్యే వరకూ ప్రతిదశనూ రియల్ టైమ్‌లో డాష్‌బోర్డు ద్వారా పర్యవేక్షించారు. దాదాపు 300కు పైగా సీసీ కెమెరాలు, కొత్తగా ఏర్పాటు చేసుకున్న 42 ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ కెమెరాల ద్వారా రద్దీని ఎప్పటికప్పుడు అంచనా వేశారు. క్యూలైన్లలో ఎక్కడైనా రద్దీ పెరిగితే వెంటనే ఆన్‌లైన్ ద్వారా గుర్తించి సిబ్బందిని అప్రమత్తం చేశారు. పోలీసులు, జిల్లా యంత్రాంగం, మీడియా సహకారం తోడు భక్తులు టిటిడి సూచనలు పాటించడం వల్లే వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు విజయవంతమయ్యాయని టీటీడీ భావిస్తోంది. భవిష్యత్తులోనూ క్యూలైన్ల నిర్వహణలో ఏఐ టెక్నాలజీని మరింత విస్తృతంగా వినియోగించనుంది. గత నెల రోజులుగా పలువురుని సూచనలు అడుగుతూ సమావేశాలు నిర్వహిస్తూ అదనపు ఈఓ వెంకయ్య చౌదరి సక్సెస్ సాధించారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



స్వచ్ఛరథం ఆపరేటర్ల ఎంపికకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తిరుపతి జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో పొడి చెత్త నిర్వహణను మరింత పటిష్టవంతంగా అమలు చేయాలనే లక్ష్యంతో స్వచ్ఛరథం కార్యక్రమమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చిందని, మొదటి దశలో జిల్లాలోని చంద్రగిరి, సత్యవేడు, శ్రీకాళహస్తి మండలాలలో అమలు చేయడానికి స్వచ్ఛరథం ఆపరేటర్ల ఎంపిక కోసం ఔత్సాహిక, అర్హత కలిగిన వారి నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా పంచాయతీ అధికారిణి సుశీలదేవి తెలిపారు. ప్రభుత్వం ఆమోదించి నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అర్హత కలిగిన వ్యక్తులు, సంస్థలు, స్క్రాప్ డీలర్లు, మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ నిర్వహకుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. వయాబిలిటీ గ్రాఫ్ ఫండింగ్ మోడల్ 1 కు రూ.25 వేలు, మోడల్ 2కి రూ.21 వేల రూపాయలుగా నిర్ణయించామన్నారు. ఆపరేటర్లుగా దరఖాస్తులు చేసుకునేవారు కనీసం మూడు సంవత్సరాల పొడి చెత్త, స్క్రాప్ నిర్వహణ అనుభవం కలిగి ఉండాలని, సంబంధిత ట్రేడ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, అనుభవ పత్రాలు, జీఎస్టీ తదితర వివరాలు ఉండాలన్నారు. ఈనెల 8వ తేదీ వరకు అప్లికేషన్లు మండల స్థాయిలో స్వీకరించబడతాయని, అటు తరువాత జిల్లాస్థాయి కమిటీ ద్వారా పది రోజుల్లో ఎంపిక ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు.



మామిడి పూతకై ఆందోళన వద్దు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

మామిడిలో పూత ఉమ్మడి చిత్తూరు జిల్లా పశ్చిమ మండలాల్లోని 'ఖదర్' వంటి రకాల్లో ప్రారంభమైంది. మిగిలిన రకాల్లో ఈ నెలలో పూత ఖచ్చితంగా వస్తుందని, దీని గురించి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రిటైర్డ్ ఎడిఎ, సాగు సలహాదారు మెరుగు భాస్కరయ్య సూచిస్తున్నారు.

పూత రాని మామిడి చెట్లకు ఇప్పుడు నీరు పెడితే, చెట్లలో మళ్లీ కొత్త చిగుర్లు వచ్చి, పూత రాకుండా పోతుందని, లేదా పూత ఆలస్యమవుతుందన్నారు. ఇప్పుడు వున్న చల్లని వాతావరణంలో నీరు పెడితే, తోటలో తేమ శాతం పెరిగి, చెట్లలో పురుగులు, తెగుళ్ల బెడద ఎక్కువ అవుతుందన్నారు. నేలలో ఇపుడు బెట్ట, నీటిఎద్దడి పరిస్థితులు అవసరం అన్నారు. పూమొగ్గలు ఏర్పడి, పెరుగుదల దశలో ఉన్నప్పుడు తేలికపాటి తడి ఇవ్వాలన్నారు. పిందె ఏర్పడిన తర్వాత (బఠాణి గింజ సైజులో ఉన్నప్పుడు), ప్రతి 15-20 రోజులకు ఒకసారి నీటి తడులు ఇవ్వాలన్నారు. రైతులు ఈ విషయంలో జాగ్రత్తగా వుండాలని సూచించారు.



పూత కోసం

తోటలలో పూత మొగ్గలు కనిపించని చోట రైతులు 13-0-45 (మల్టీ-కె) ఏ10-15 గ్రాములు/లీటరుకు, ఫార్ములా-4 (మైక్రోన్యూట్రియెంట్ మిశ్రమం) ఏ2.5 గ్రాములు/లీటరు చొప్పున కలిపి పిచికారీ చేయాలని మనవి. ఇది మామిడిలో పూత రావడానికి సహాయపడుతుంది. సాంకేతిక పరిజ్ఞానం లేని వ్యక్తుల మాటలు విని, నకిలీ వార్తలు చూసి ఇతర రసాయనాలను పిచికారీ చేయాల్సిన అవసరం లేదని రైతులు గుర్తుంచుకోవాలి.

లేత పూత దశలో మామిడికి రక్షణ

పూత మొగ్గ, లేత పూత దశలో మామిడి పంటను తేనె మంచు పురుగులు, మిడ్జి పురుగు (మిడ్జి ఈగ), బూడిద తెగులు ఆశిస్తాయి. వీటి నివారణకు, లీటరు నీటికి 0.5 మి.లీ ఇమిడాక్లోప్రిడ్ (లేదా) బ్యూప్రోఫెజిన్ 2 మి.లీటర్లతో పాటు వెట్టబుల్ సలార్ 3 గ్రా (లేదా) మైక్లోబుటానిల్ 1గ్రా, 20 శాతం బోరాన్‌ను (లీటరు నీటికి 1 నుండి 2 గ్రాములు) కలిపి పిచికారీ చేయాలి. పూమొగ్గ దశలలో బోరాన్ పిచికారీ చేయడం వల్ల ఫలదీకరణ మెరుగుపడుతుంది . పూత రాలడం తగ్గి పిందెలు బాగా వస్తాయి. పిందె నిలబడడం పెరుగుతుంది. కాయలు పగలకుండా వుంటాయి. బోరాన్‌ను లేత పూత దశలో, పిందెలు వ ద్ధి చెందే దశలో పిచికారీ చేసే మందులతో కలిపి స్ప్రే చేయవచ్చు.

కొత్తశానంబట్లలో జల్లికట్టు

ముందే వచ్చిన సంక్రాంతి

ప్రజాశక్తి - చంద్రగిరి

చంద్రగిరి మండలం కొత్తశానంబట్లలో శుక్రవారం వేడుకగా జల్లికట్టు ఉత్సవం జరిగింది. చంద్రగిరికి ముందే సంక్రాంతి వచ్చిందా అన్నట్లుగా వాతావరణం అట్టహాసంగా కనిపించింది. శుక్రవారం చంద్రగిరి మండలం కొత్తశానంబట్ల గ్రామంలో ఈ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా జల్లికట్టు సంబరాలు జరపడం ఆనవాయితి. కాని కొత్త శానంబట్లలో మాత్రం న్యూ ఇయర్ పురస్కరించుకొని జనవరి 1వ తేది జరపడం ఆనవాయితీ. గ్రామంలో యువకుల మధ్య మనస్పర్ధలు రావడంతో నూతన సంవత్సరం రోజు జల్లికట్టు జరపలేదు. శుక్రవారం అత్యంత వైభవంగా గ్రామంలో జల్లికట్టు వేడుకలు నిర్వహించారు. పశువుల కొమ్ములను అందంగా అలంకరించి వాటి కొమ్ములకు చెక్కపలకలు, టవళ్ళు, ఇతర బహుమతులు కట్టారు. పశువుల కొమ్ములకు ఉన్న బహుమతులను చేజిక్కించుకొనేందుకు అనేక ఇతర గ్రామాల నుంచి యువకులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. పండుగను తిలకించేందుకు జిల్లా నలుమూలల నుంచి ప్రజలు వచ్చారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి గ్రామస్తులు పెద్ద ఎత్తున పశువులను తీసుకువచ్చారు. పశువులను ముస్తాబు చేసిన తర్వాత ఉత్సహాంగా గ్రామ యువకులు పశువులను యువకులపై వదలిపెట్టారు. పశువులను నిలువరించేందుకు యువకులు కొంత ఇబ్బంది పడ్డారు. ఈ తరుణంలో పలువురి యువకులకు గాయాలైయ్యాయి. కొంతమంది పశువులను నిలువరించి, వాటి కొమ్ములకు ఉన్న బహుమతులను చేజిక్కించుకొని విజయ గర్వంతో కేరింతలు కొట్టారు. కొని పశువులు యువకులను తప్పించుకొని పరుగులు పెట్టడంతో పశువుల యజమానులు పశువులకు జేజేలు చెప్పారు.

పలువురికి గాయాలు

కొత్తశానంబట్ల గ్రామంలో జరిగిన జల్లికట్టు సంబరాలలో నిలువరించే ప్రయత్నంలో పది మంది యువకులు తీవ్రంగా గాయపడ్డారు. పలువురు యువకులకు తీవ్రగాయాలయ్యాయి. దాదాపు 20 మంది యువకులకు స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన యువకులను స్థానిక ఆసుపత్రికి తరలించి గ్రామస్తులు చికిత్స చేయించారు.

అన్నదానం

జల్లికట్టు సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అశేష జన వాహిని కి గ్రామస్తులు అన్నదానం చేశారు. పులిహోర ప్యాకెట్ లను, బిర్యానీ ప్యాకెట్లను, వాటర్ ప్యాకెట్ లను అందజేసి ఆకలి తీర్చారు.



ఆర్‌టిఐ కమిటీ సెక్రటరీగా ధారా లంకయ్య

ప్రజాశక్తి - నాగలాపురం: ఆర్టిఐ సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సత్యవేడు సెక్రటరీగా తిరుపతి జిల్లా, నాగలాపురం మండ లం, సుబ్బానాయుడు కండ్రిగకు చెందిన డి.లంకయ్యను నియమిస్తూ, కమిటీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ శుక్రవా రం నియామక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సమాజంలో ఆర్టిఐ హక్కులపై అవగాహన కల్పించేందుకు ఆర్టిఐ సభ్యులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆర్టిఐలో నూతన కమిటీలు వేయనున్నట్లు, ఆసక్తి ఉన్నవారు జాతీయ కమిటీని సంప్రదించాలని కోరారు. అనంతరం లంకయ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో సమాచార హక్కు చట్టం సాధన కమిటీలో చోటు కల్పించినందుకు చంటి ముదిరాజ్, సూర ప్రవతి, మల్లం వెంకటేష్, ఉమ్మడి జిల్లాల ఇంచార్జ్ వెట్టి భాగ్యరాజ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. సొంత ప్రయోజనాలకు తావులేకుండా, కేవలం సమాజ అభివృద్ధికి, కమిటీ ఆదేశాలకు కట్టుబడతానని తెలిపారు. అవినీతి, దౌర్జన్యాలను అరికట్టేందుకు ఆర్టిఐ లాంటి వజ్రాయుధంతో ప్రజలను చైతన్య వంతులను చేస్తామన్నారు.

అసంపూర్తిగా పంచాయతీ భవనం



ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిగ మండలం, పుతేరి గ్రామ పంచాయతీ భవన నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయింది. భవనం లేక గ్రామ పాలనా వ్యవస్థ అద్దెభవనాలకే పరిమితం కావడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మండలంలోని తమ గ్రామం వివరిగా ఉండటంతో అభివృద్ధి పనులపై అధికారులు, నాయకులు దృష్టి సారించడంలేదని విమర్శిస్తున్నారు. గ్రామాభివృద్ధికి కేంద్రంగా ఉండాల్సిన పంచాయతీ భవనం పూర్తిగా వినియోగంలోకి వస్తే పరిపాలన ప్రజలకు మరింత చేరువ అవుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పరిపాలన వ్యవస్థ బలోపేతం కావాలంటే ఇలాంటి గ్రామాల్లో మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టాల్సిన అవసరముందని గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు పుతేరి గ్రామ పంచాయతీ భవనాన్ని వెంటనే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

విద్యార్థులకు నూతన వస్త్రాలు బహూకరణ

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని వెస్ట్ వరత్తూర్ ఎంపీ ఎస్ పాఠశాలలో సంక్రాంతి పండగ కానుకగా నిరుపేద విద్యార్థులకు కొత్త దుస్తులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు హేమంత్ కుమార్, విద్యాశాఖ అధికారి ముని సుబ్రమణ్యం శు క్రవారం బహూకరించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి ఆవల ముని సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయుడిని అభినందించారు. విద్యార్థులు చక్కగా చదివి మంచి స్థాయికి ఎదగాలని సూచించారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి- వరదయ్యపాలెం : ఆంగ్ల నూతన సంవత్సరాది సందర్భంగా బీజేపీ, సేవా అండ్ స్త్రై ఫౌండేషన్ సంయుక్తంగా గోపాల్ రావు గిరిజన కాలనీలోని 25 మంది వృద్ధులకు శుక్రవారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక తహశీల్దార్ సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఫౌండేషన్ సభ్యులు రియాజ్‌ను అభినందించారు. అనంతరం వరదయ్యపాలెం పంచాయతీ సెక్రటరీ బసిరెడ్డి మాట్లాడుతూ పది సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న బీజేపీ ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా రియాజ్ ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతి, వీఆర్ఓ కిరణ్, బీజేపీ సభ్యులు అబ్బుల్లా, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల తనిఖీ

ప్రజాశక్తి - వెంకటగిరి : వెంకటగిరి మండలం, యాతలూరు పంచాయతీలో జరుగుతున్న ఫిష్ పాండ్ పనులను డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస ప్రసాద్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ పనులు నాణ్యంగా చేయాలని, ఉపాధి హామీలో భాగంగా కూలీలకు 100 రోజులు పని కల్పించాలని ఆదేశించారు. 5వ తేదీన అన్ని పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించి కొత్త పథకంలో ఇప్పుడున్న 100పని దినాలు 125రోజులకు పెంచుతున్న విషయాన్ని, పంచాయతీలకు గల ప్రాధాన్యాన్ని తెలియజేయాలని సూచించారు. పంచాయతీలలో జరుగుతున్న పశువుల షెడ్లు పనుల పురోగతిని పరిశీలించి రైతులు వీటిని సక్రమంగా ఉపయోగించుకోవాలని కోరారు. అనంతరం గ్రామ పంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. ఏపీడీ వెంకట కోర్నీ డైరెక్టర్ చంద్ర శేఖర్ రాజు ,ఎపీఓ క్రిష్ణయ్య, ఈసీ ముని శేఖర్, టెక్నికల్ అసిస్టెంట్ బుజ్జయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ ముని తదితరులున్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి - పిచ్చాటూరు: కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. శుక్రవారం నారాయణవనం తహశీల్దార్ కార్యాలయంలో అన్నదాతలకు ప్రభుత్వం అందించే నూతన పట్టాదారు పాసుపుస్తకాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ భూములను రీ సర్వే చేసి రైతులకు శాశ్వత పట్టాదారు పాసు పుస్తకాలను అందిస్తుందన్నారు. ఆర్డీఓ భాను ప్రకాష్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి డివిజన్ రెవెన్యూ సమస్యలపై గ్రామాల్లో అవగాహన కల్పించి సమస్యలను తగ్గించే విధంగా చర్యలు చేపట్టను న్నారు. అనంతరం రైతులకు కొత్త పట్టాదారు పాసుపుస్తకాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. వెలుగు ఆధ్వర్యంలో తలపెట్టిన మన డబ్బులు - మన లెక్కలు కార్యక్రమం ద్వారా మహిళా సంఘాల సభ్యులకు ఎమ్మెల్యే ఆదిమూలం అవగాహన కల్పించారు. అనంతరం ఆర్డీఓ భాను ప్రకాష్, జడ్పీటీసీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్, ఏపీఎం, ఎంపీడీఓ, తహశీల్దార్ లతో కలిసి అవగాహన ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.

2 నుంచి సర్వదర్శనం

ప్రజాశక్తి - తిరుమల: వైకుంఠ ద్వార దర్శనానికి భక్తులను జనవరి 2వ తేదీ నుండి 8వ తేదీ వరకు సర్వదర్శనంలో అనుమతిస్తున్నట్లు టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి చెప్పారు. తిరుమలలోని క్యూలైన్లను, వైకుంఠం క్యూ కాంప్లెక్సులను శుక్రవారం అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ వైకుంఠ ద్వార దర్శనానికి విచ్చేసే భక్తులకు నాలుగో రోజైన శుక్రవారం నుండి 8వ తేదీ వరకు పూర్తిగా సర్వదర్శనానికి కేటాయించినట్లు తెలిపారు. జనవరి 1వ తేదీ సాయంత్రం నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తిరుమలకు వస్తున్నారని, జనవరి 1వ తేదీ రాత్రి నుండి సర్వదర్శనం భక్తులను వైకుంఠ ద్వార దర్శనానికి అనుమతించిందని చెప్పారు. శ్రీవారి ఆలయంలో అన్ని ఆర్జిత సేవలు, బ్రేక్ దర్శనాలు, ప్రత్యేక దర్శనాలను టీటీడీ రద్దు చేసిందని తెలియజేశారు. భక్తులకు అన్నప్రసాదాలు, నీరు, పాలు శ్రీవారి సేవకుల ద్వారా నిరంతరాయంగా అందిస్తున్నట్లు తెలిపారు.

శ్రీవారి పథకాలకు రూ.20 లక్షల విరాళం

శ్రీ ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.10 లక్షలు, శ్రీ బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని స్కీంకు రూ.10 లక్షల విరాళాన్ని దాతలు టిటిడికి అందించారు. హైదరాబాద్ కు చెందిన రెడిఎస్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో వంగల హర్షవర్ధన్ రూ.10 లక్షలు శ్రీ వెంకటేశ్వర ప్రాణదాన ట్రస్టు, గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ జాయింట్ డైరెక్టర్ నేలటూరి భవ్య సాంబశ్వరా రూ. 10 లక్షలు శ్రీ బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని స్కీంకు డీడీలను అందజేశారు. ఈ మేరకు రూ. 20 లక్షల డిడిలను టిటిడి చైర్మన్ బి.ఆర్. నాయుడుకు శుక్రవారం ఆ సంస్థల ప్రతినిధుల తరుపున తిరుపతి బాలాజీ ఎలక్ట్రికల్ డిజిఎం సాధన సమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్ అందజేశారు. అచంచలమైన భక్తితో విరాళాలు అందించడం పట్ల చైర్మన్ హర్షం వ్యక్తం చేశారు.

పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ



ప్రజాశక్తి చిట్టమూరు: చిట్టమూరు మండలంలో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీకి శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. వెలుగాజులపల్లిలో నీటి సంఘం అధ్యక్షులు దువ్వూరు సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా, సోమసముద్రం గ్రామంలో టిడిపి మండల కన్వీనర్ గణపతి కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గణపర్తి కిషోర్ నాయుడు మాట్లాడుతూ పట్టాదారు పాసు పుస్తకాలపై రాజకీయ నాయకుల ఫోటోలు కాకుండా ప్రభుత్వ రాజముద్ర ముద్రించినట్లు తెలిపారు. డిప్యూటీ తహశీల్దార్ నిరంజన్ బాబు మాట్లాడుతూ ఈ కార్యక్రమం మండలమంతా జనవరి రెండవ తారీకు నుండి 9వ తారీకు వరకు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గుండుబో యిన కస్తూరయ్య, ముస్లిం మైనారిటీ అధ్యక్షులు రషీద్ భాష, సోమసముద్రం నీటి సంఘం అధ్యక్షులు వెంకట సుబ్రహ్మణ్యం నాయుడు, డిప్యూటీ తహశీల్దార్ నిరంజన్ బాబు మండల సర్వేయర్ వెంకటేశ్వర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుధ గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వాకాడు: వాకాడు మండలం, జువ్వినట్టు పంచాయతీలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన రీ - సర్వే ప్రాజెక్ట్‌లో భాగంగా శుక్రవారం ఎమ్మార్వో సయ్యద్ ఇక్బాల్ ఆధ్వర్యంలో రైతులకు భూ పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. జువ్వినట్టు పంచాయతీలోని గ్రామాలకు మొత్తం కొత్తగా 55 పాసుపుస్తకాలు మంజూరు కాగా, కొంతమంది రైతుల అభ్యర్థన మేరకు కొన్ని పాస్ పుస్తకాలను సరి చేసుకొనుటకు మినహాయించి, మిగతా వాటిని పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు దువ్వూరు మధుసూదన్ రెడ్డి, సాగునీటి సంఘ అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి, టిడిపి నాయకుడు ద్వారకనాథరెడ్డి, జనసేన నాయకుడు చంద్రయ్య, వీఆర్వోఓ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు మండల పరిధి, అయ్యవారిపాలెంలో రీ సర్వే చేసిన భూములకు గూడూరు తహశీల్దార్ ప్రసాద్ చేతుల మీదుగా రైతులకు శుక్రవారం పాస్ బుక్‌లు పంపిణీ చేశారు. తహశీల్దారు మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యలను పరిష్కరించేందుకు రీ సర్వే చేపట్టడం జరిగిందన్నారు. అయ్యవారిపాలెం గ్రామానికి చెందిన రైతులకు 352 పాస్ బుక్‌లను అందచేశామన్నారు. త్వరలో మిగతా గ్రామాలకు సంబంధించిన పాస్ బుక్‌లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ చైతన్య, గూడూరు మండల టీడీపీ అధ్యక్షులు వెంకటేశ్వర రాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వెంకటగిరి టౌన్: సైదాపురం మండలం, ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన రైతులకు నూతన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల ఆస్తిపై హక్కు రైతులకే ఉండాలని, పాలకుల ఫోటోలు ఉండకూడదన్నారు. జోగిపల్లి పంచాయతీ రైతులకు 186, సముద్రాల కండ్రిగ రైతులకు 80 పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. మిగిలిన గ్రామాల్లో త్వరలోనే అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, పిఎసిఎస్ అధ్యక్షులు, మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -కోట : కోట మండలం, ఎన్ పి కొత్తపాలెం పంచాయతీలో భూ రీ సర్వేలో భాగంలో శు క్రవారం తహశీల్దార్ కటారి జయజయ రావు ఆధ్వర్యంలో రైతులకు భూ పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు.173 మంది అర్హులకు గాను నోషనల్ ఖాతా, చనిపోయిన, తదితర వాటి తీసివేయగా మిగతా 126 పాసుపుస్తకాలును తహశీల్దార్, పెన్నక్క చెరువు నీటి సంఘం అధ్యక్షులు నెల్లూరు మోహన్ రెడ్డి చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో శ్రీనివాసులు, ఎంపిటీసీ నారాయణ, శంకర్ రెడ్డి, హరి ప్రసాద్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి - బాలాయపల్లి: రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రాదాన్యతనిస్తుందని మండల పార్టీ తాజా మాజీ అధ్యక్షులు రాయి సత్యనారాయణ, రాయి మస్తాన్ నాయుడులు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని బాలాయపల్లి, యాచవరం గ్రామాల్లో రైతులకు పట్టా దారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూసమస్యలపై అధికారుల చుట్టూ తిరిగే పనిలేకుండా రెవెన్యూ క్లినిక్‌లు ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ విజయలక్ష్మి, ఆర్డీవో శ్రీకాంత్, విఆర్డిఓ పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

చెస్ పోటీల్లో శ్రీ విద్యానికేతన్ విద్యార్థులు ప్రతిభ



ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణం, స్థానిక వెంక టేశ్వర స్వామి గుడి ప్రాంతం లోని, సాయి విద్యానికేతన్ పాఠ శాలలో చెస్ కోచ్ జి.శ్రీనివా సులు ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-16 చెస్ పోటీల్లో సాయి విద్యానికేతన్ పాఠశాలకు చెందిన బి.కార్తీక్ మొదటి బహుమతి, భరద్వాజ్ 13వ ర్యాంకు, శివానందం 20వ ర్యాంకు, మునిహర్ష 25వ ర్యాంకు, సన్విత 41వ ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా విజేతలను సాయి విద్య నికేతన్ విద్యాసంస్థల అధినేత బాడోలు వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయురాలు శ్రావణి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీనివాసులు అభినందించారు. ప్రిన్సిపల్ దయాకర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు, ఆటల పోటీల్లో పాల్గొంటే మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన పార్టీ సభ్యులకు ప్రశంసా పత్రాలు



ప్రజాశక్తి - నాయుడుపేట: టిడిపి అధినేత చంద్ర బాబు నాయుడు పిలుపుమేరకు అంకితభావంతో పనిచేస్తూ, పార్టీ కష్టకాలంలో పార్టీ విజయంకోసం, తమ పరిసరాల అభివృద్ధికి, ప్రజల కోసం నిజాయితీగా పనిచేసిన పార్టీ సభ్యుల సంక్షేమానికి, వారి గుర్తింపుకు పార్టీ పెద్దపీట వేస్తుందనటానికి ఈ కార్యక్రమం ఒక చిన్న ఉదాహరణని సూళ్లూరుపేట నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ పేర్కొన్నారు. నాయుడుపేట పట్టణంలోని శ్రీనివాస కళ్యాణం మండపంలోని టిడిపి కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పార్టీలో నిజాయితీగా పనిచేసిన పార్టీ సభ్యులను గుర్తించి వారికి టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మంత్రివర్యులు నారా.లోకేష్ బాబు స్వహస్తాలతో సంతకం చేసిన ప్రశంస పత్రాలను మాజీ ఎంపీ, సూళ్లూరుపేట టీడీపీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, ఎమ్మెల్యే విజయశ్రీ చేతుల మీదుగా ఎంపికైన వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రశంసా పత్రాన్ని అందుకున్న తిరుపతి జిల్లా టిడిపి యువత ఉపాధ్యక్షుడు అవధానం సుధీర్ మాట్లాడుతూ ఈ ప్రశంసా పత్రానికి ఎంపికైనందుకు ఆనందంగా ఉందని పార్టీ విజయం కోసం కష్టపడ్డ కార్యకర్తలను గుర్తించి వాళ్ళందరిని ఈ రీతిగా సత్కరించినందుకు పార్టీ నాయకులకు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు కందల కృష్ణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్.కే.రఫీ,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అత్తి కాయల.సుబ్రహ్మణ్యం, మైలారి.రాజశేఖర్ఎస్. జె జ్యువలరీ పొట్లపూడి.రాజేష్, పోలేరమ్మ ఆలయ చైర్మన్ నానాబాల.సుబ్బారావు,పలుకూరు.ముత్యాలయ్య, కాపులూరు.చక్రపాణి పలువురు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ మాంటిక్ కమిటీని పుత్తూరు మండలంలో ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు మహేష్ ఎస్సీ, ఎస్టీ సంఘం జిల్లా కార్యదర్శి నందయ్యల ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ మాంటిక్ కమిటీని పుత్తూరు మండలంలో ఏర్పాటు చేయాలని శుక్రవారం పుత్తూరు తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ పుత్తూరు మండల పరిధిలో ఇంతవరకు ఎస్సీ, ఎస్టీ మాంటిక్ కమిటీ ఏర్పాటు చేయలేదని తెలిపారు. ఈ కమిటీ ద్వారా దళిత గ్రామాలు, ఎస్సీ, ఎస్టీ గ్రామాల్లో స్మశాన సమస్యలు, దారి సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. జస్టిస్ పున్నయ్య సిఫార్సు కమిటీని జీవోను అమలు చేయాలని కోరారు. వీరి వినతిపై స్పందించిన తహశీల్దారు కమిటీ ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు.

నిర్బంధించిన మత్స్యకారులను విడుదల చేయాలి : ఎంపీ

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన తొమ్మిది మంది మత్స్యకారులను బంగ్లాదేశ్ కోస్ట్ గార్డ్ నిర్బంధించిన ఘటనపై కేంద్ర విదేశాంగ శాఖా మంత్రి డాక్టర్ జైశంకర్‌కు, అలాగే బంగ్లాదేశ్‌లోని భారత హైకమిషనర్ ప్రణయ్ వర్మకు తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి లేఖలు రాసి తక్షణ జోక్యం చేసుకోవాలని కోరారు. విజయనగరం జిల్లాకు చెందిన మత్స్యకారులు గత ఏడాది అక్టోబర్ 21న బంగాళాఖాతంలో పశ్చిమ బెంగాల్ తీరానికి సమీపంలోని మిడ్ సీ ప్రాంతంలో చేపల వేటకు వెళ్లిన సమయంలో అనుకోకుండా సముద్ర సరిహద్దులు దాటిన కారణంగా బంగ్లాదేశ్ కోస్ట్ గార్డ్ సిబ్బంది వారిని వారి మత్స్యకార పడవతో సహా అదుపులోకి తీసుకున్నట్లు ఎంపీ లేఖలో ప్రస్తావించారు. ఈ మత్స్యకారులు సంప్రదాయ వ త్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నవారని, వారి నిర్బంధం కారణంగా కుటుంబాలు తీవ్రమైన మానసిక, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ఈ ఘటనలో ఎటువంటి నేర ఉద్దేశం లేదని, సాధారణ మత్స్యకార కార్యకలాపాల సమయంలో జరిగిన అప్రమత్తత లోపమే ఇందుకు కారణమని ఎంపీ స్పష్టం చేశారు. అంతర్జాతీయ సముద్ర చట్టాలను అనుసరిస్తామని బంగ్లాదేశ్ కూడా సంతకం చేసిన దేశమని, ఆ చట్టంలోని ఆర్టికల్ 73.2, 73.3 ప్రకారం మత్స్యకారులతోపాటు వారి పడవను వెంటనే విడుదల చేయాల్సి ఉంటుందని గుర్తుచేశారు. అంతర్జాతీయ చట్టాలు, మానవతా దక్పథాన్ని పరిగణనలోకి తీసుకుని తొమ్మిది మంది భారతీయ మత్స్యకారులను వారి పడవతో సహా త్వరితగతిన విడుదల అయ్యేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, అలాగే బంగ్లాదేశ్‌లోని భారత హైకమిషన్ బంగ్లాదేశ్ ప్రభుత్వంతో చర్చలు జరపాలని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి కోరారు.

గర్భిణుల ఆరోగ్య స్థితిపై సమీక్ష

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: జిల్లాలోని చిన్నారులు, గర్భిణుల ఆరోగ్య స్థితిగతులపై స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి ఎ.సూర్యకుమారి కీలక సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్‌లో శిశు సంక్షేమ సాధికారిత అధికారి, సిడిపిఒలు, సూపర్‌వైజర్లతో కలిసి సమీక్ష చేశారు. పోషకాహార లోప నివారణ, పిల్లల్లో ఎదుగుదల లోపం, వయస్సుకు తగిన బరువు లేకపోవడం, తక్కువ బరువు ఉన్న చిన్నారుల శాతాన్ని తగ్గించడానికి తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. గ్రేడ్-1, గ్రేడ్-2 లో ఉన్న పిల్లలకు ప్రత్యేక పోషకాహారం అందేలా చూడాలని ఆదేశించారు.

ఎమ్మెల్యే ముందే తెలుగు తమ్ముళ్ల వాగ్యుద్ధం

- ప్రజాదర్బార్‌లో టిడిపి నాయకుల ఆగ్రహావేశాలు
- పార్టీ పెద్దలు స్పందించకుంటే పార్టీకి తీవ్ర నష్టం : అభిమానులు, విశ్లేషకులు



ప్రజాశక్తి - నాయుడుపేట: నియోజకవర్గంలోని ప్రజలకు ఎన్నాళ్ళ నుంచో పరిష్కారానికి నోచుకోని సమస్యలను తెలుసుకుని పరిష్కరించడానికే ప్రజా దర్బారు నిర్వహిస్తున్నట్లు సూళ్లూరుపేట నియోజకవర్గ శాసనసభ్యురాలు నెలవల విజయశ్రీ తెలిపారు. శుక్రవారం నాయుడుపేట మున్సిపాలిటీలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయశ్రీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ వైస్ చైర్మన్ 786 ఎస్కే రఫీ అధ్యక్షత వహించారు. ప్రజల సమస్యలు తెలుసుకుని ఎమ్మెల్యే వారి నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఎన్నాళ్ళ నుంచో పరిష్కారానికి నోచుకోక మరుగున పడిపోయిన ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అర్జీదారుల సమస్యలను ఆన్లైన్లో ఎక్కించి వారికి సూచించిన గడువు లోపల సమస్యలు పరిష్కరించబడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన నాయకులు మాట్లాడుతూ ప్రజా దర్బారు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని వారి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. నాయకులు పట్టణంలో జరుగుతున్న అక్రమణలపై అధికారులను ప్రశ్నించారు. అధికారులు వాటిపై త్వరలో చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సభలో నాయకుల వివాదం

ప్రజా దర్బార్ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తున్న మునిసిపల్ వైస్ చైర్మన్ ఎస్. కే.రఫీ, పట్టణ టిడిపి అధ్యక్షుడు కందల కృష్ణారెడ్డి ల మధ్య కొంత సేపు మాటల యుద్ధం జరిగింది. అధ్యక్షుడు వేదిక పైకి నాయకులను ఆహ్వానిస్తున్న సమయంలో టిడిపి నాయకులను సరిగా గుర్తించలేదని, తన ఇష్టానుసారం నడుచుకుంటూ నాయకులను అవమానిస్తున్నాడంటూ పట్టణ అధ్యక్షుడు కృష్ణారెడ్డి మండిపడ్డారు. దీనికి ఘాటుగా అధ్యక్షుడు రఫీ కూడా సమాధానంవివ్వడంతో, వారిద్దరి మధ్య కొంత ఉద్రిక్త పరిస్థితిని నెలకొనింది. కొద్దిసేపటికే ఎవరికివారు సర్దుకోవడంతో వివాదం సద్దుమణిగి కార్యక్రమం యధావిధిగా కొనసాగింది. ఎమ్మెల్యే ముందే ఇలా నాయకులు ఇలా కీచులాడుకోవడంపై పలువురు అసహనం వ్యక్తం చేశారు. తన సమక్షంలో ఇంత గొడవ జరుగుతున్నా, ఆమె వారిని నివారించేందుకు ప్రయత్నించకపోవడం, వారిని కట్టడి చేయలేకపోవడంతో.. టిడిపి నాయకుల్లోని అంతర్గత యుద్ధం బయటపడిందంటూ ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రజల్లో గుసగుసలు వినిపించాయి. ఎమ్మెల్యే తీరుపై సభలోని వారందరు ఒకింత ఆశ్చర్యాన్ని గురయ్యారు. ఈ మధ్యకాలంలో టిడిపిలోని అంతర్గత పోరు అక్కడక్కడ జరుగుతున్న సభలలో వివాదంగా మారుతుంది. నిన్న మొన్నటి దాకా ప్రతిపక్ష పార్టీలో ఉండి టిడిపి పార్టీ విజయం కోసం కష్టపడుతున్న కార్యకర్తలను అనేక ఇబ్బందులు గురిచేసి ఇప్పుడు పార్టీ మారి టిడిపిలోకి చేరిన వారికి ఎమ్మెల్యే, ఇంచార్జ్ పార్టీలో అగ్రస్థానం కల్పిస్తూ నిజమైన టిడిపి నాయకులను, కార్యకర్తలను అవమానాలు గురి చేస్తున్నారంటూ నాయకుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాంటి వారికి పార్టీలో ఎలాంటి గుర్తింపు ఇవ్వరాదని కొద్దిరోజుల క్రితం పార్టీలో కొంత వివాదం చెలరేగింది. కొంతమంది టీడీపీనాయకులు, కార్యకర్తలు ఈ విషయంపై ఎమ్మెల్యేను, సూళ్లూరుపేట టిడిపి ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, నియోజకవర్గ పరిశీలికులకు వినతి పత్రాలు అందజేశారు. అయినప్పటికీ ఎలాంటి మార్పు కనబడకపోవడంతో ఇలా సభలు జరిగినప్పుడు వారి ఉక్రోషాలు బయటపడుతున్నాయి. పార్టీ పెద్దలు కలుగజేసుకుని ఇలాంటి వివాదాలు మళ్లీ పునరావృతం కాకుండా, పార్టీ ప్రతిష్టకు భంగం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని, ఈ చిన్న చిన్న వివాదాలు చిలికి చిలికి పెను తుఫానుగా మారితే పార్టీకి తీరం నష్టం జరుగుతుందని టిడిపి అభిమానులు, రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ఆధునిక వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ఆధునిక వ్యవసాయ పద్ధతులపై స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులకు ఏరీస్ ఆగ్రో సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భూసార పరీక్షలు, డ్రోన్‌ల వియోగంపై ప్రదర్శన ఇచ్చారు. వ్యవసాయ రంగంలో సాంకేతికతతో కూడిన యాంత్రీకరణ విధానాలను అవలంభించడం ద్వారా తక్కువ పెట్టుబడులతో అధిక దిగుబడులు సాధించవచ్చని ప్రిన్సిపాల్ రాజశేఖర్ రెడ్డి తెలిపారు. వ్యవసాయ రంరంలో ఉన్న ఉద్యోగావకాశాలను దక్కించుకుని రైతులకు బాసటగా నిలవాలని సూచించారు. అనంతరం వ్యవసాయ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. అధ్యాపకులు, ఏరీస్ ఆగ్రో సిబ్బంది పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే అవార్డుల ప్రదానోత్సవం

ప్రజాశక్తి - క్యాంపస్ : తిరుపతి, జీవకోన, విశ్వం విద్యా సంస్థల ప్రాంగణంలో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నేషనల్ హ్యూమన్ రైట్స్ (భారత ప్రభుత్వ ఆధ్వర్యం) వారి సారథ్యంలో విశ్వం హై స్కూల్‌లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విద్యా రంగంలో విశేష సేవలు అందిస్తున్న కోచింగ్ ఫెరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు,విశ్వం విద్యా సంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ ఎన్.విశ్వనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో విశ్వం విద్యా సంస్థల ఉపాధ్యాయులు శిరీష, సరా,హైమవతి, ప్రసన్న కుమారిలకు సావిత్రిబాయి పూలే ఉత్తమ ఉపాధ్యాయుల మెమెంటోలు, ప్రశంసాపత్రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కవయిత్రి మొల్లమాంబ సాహితీ విజ్ఞాన పీఠం, తిరుపతి చైర్మన్ బి.వి. కేశవులు ఉడయార్, ఆంధ్రప్రదేశ్ మాజీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ బి.వి. జమున హాజరై అవార్డు గ్రహీతలను అభినందించారు. ఈ కార్యక్రమాన్ని నేషనల్ హ్యూమన్ రైట్స్ (భారత ప్రభుత్వం) అధ్యక్షులు శోభా ప్రభాకర్ రాజ్, ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు గౌండం ప్రభాకర్ రాజు సౌజన్యంతో విజయవంతంగా నిర్వహించారు. సమాజ అభివృద్ధికి విద్య ఎంతో కీలకమని, సావిత్రిబాయి పూలే సేవలు స్ఫూర్తిదాయకమని వక్తలు తెలిపారు.

యుటిఎఫ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : నారాయణవనం మండల శాఖ పక్షాన, మండల విద్యాశాఖ అధికారి కోదండ నాయుడు చేతుల మీదుగా శుక్రవారం యుటిఎఫ్ సభ్యులు డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు ఎస్ఎస్ నాయుడు, దాసరి మునెయ్య, మండల గౌరవ అధ్యక్షులు చెంగల్ రాజు, దశరథయ్య, ఆర్ శ్రీనివాస్, సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తులు పంపిణీ



ప్రజాశక్తి - నాయుడుపేట: నాయుడు పేట మండలంలోని శ్రీనివాసపురం మండల పరిషత్ పాఠశాలలో అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కృష్ణవేణి శుక్రవారం విద్యార్థులకు దుస్తులు, బిస్కెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి లీగల్ సెల్ న్యాయవాది పనబాక గంగరాజు, క్లస్టర్ హెచ్ ఎం మీనాకుమారి, హ్యూమన్ రైట్స్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ జిలానీ భాషా, హ్యూమన్ రైట్స్ సెక్రటరీ సుధాకర్, సురేంద్ర రెడ్డి, గిరి, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ ఎలెక్ట్ రామ్ మోహన్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కె.చంద్రయ్య, టీడీపీ నాయకులు పనబాక గంగబాబు, భవిత స్కూల్ ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం, ఎస్ ఎం సి సభ్యులు పాల్గొన్నారు.

నిడిగల్లు సొసైటీ మాజీ అధ్యక్షుడు మృతి



ప్రజాశక్తి - బాలాయపల్లి: మండల పరిధి లోని నిడిగల్లు పంచాయతీ, గాజుల పల్లికి చెందిన కాసరం రంగనాదం (75) నిడిగల్లు సొసైటీ అధ్యకులుగా, సెంట్రల్ బ్యాంకు డైరెక్టరు పలుమార్లు పదవీ బాధ్యతలు నిర్వహించారు. రంగనాధం నేదురుమల్లి కుటుంబా నికి నమ్మినబంటుగా ఉండేవారు. టీడీపీ అధికారం లోకి రాకముందు వరకు ఏళ్ల తరబడి సొసైటీ బాధ్యతలు నిర్వహించేవారు. రంగనాదం మృతి వైసీపీ పార్టీకి తీరని లోని ఆ పార్టీ నాయకులు యాచవరం సొసైటీ మాజీ అధ్యక్షులు రావిళ్ల వెంకట క్రిష్ణమ నాయుడు పేర్కొన్నారు. రంగనాదం మృతదేహానికి నిడిగల్లు సర్పంచ్ చప్పిడి గాయత్రి, శ్రీనివాసులు రెడ్డి నివాళులర్పించి ఆయన కుటుంబానికి ప్రగాడ సానుబూతి తెలియజేశారు.

బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్ రామయ్య

ప్రజాశక్తి చిట్టమూరు : మండల పరిధిలోని రెవెన్యూ కార్యాలయంలో శుక్రవారం రామయ్య తహశీల్దారుగా బాధ్యతలు స్వీకరించారు. ఎఫ్ఎసి తహశీల్దారుగా ఉన్న నరేష్ రిలీవ్ అయ్యారని తెలిపారు.

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION) AT TIRUPATI
I.A.No. 661/2025, O.S.NO. 119 / 2025

Venati Srikanth Reddy ...Petitioner/Plaintiff
V/s
A.Srinivasulu & anothers ...Respondents/Defendants

SUMMONS to RESPONDENT NO. 2/ DEFENDANT No.2.

V.Palani, S/o.V.Devarajulu, Real Estate Business. residing at D.No.19-8-3, Dasari Matam, Tirupati, Tirupati District.

Please take summons that the plaintiff filed the above suit for temporary injunction against you and the same is posted for your appearance. So, you are hereby called upon to appear before the Hon'ble Court on 05-01-2026 at 10.30 a.m., failing which the matter will be decided exparte.

Hearing Date: 05-01-2026.
//'by order of court//

M.G.VIJAYA KUMAR
Advocate for Plaintiff, Tirupati

మహారాజశ్రీ గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.NO. 141 OF 2025

Pallamala Haranadha Reddy ...వాది
Vs
Jilla Venkata Seshaiah ... ప్రతివాది

To
Jilla Venkata Seshaiah, S/o Rama Swamy, R/o Opp.to D.No. 12/130, Gamallapalem, East Gudur, Tirupati Dist.

దావా నోటీసు

పై నెంబరు దావాలో పరిహారం ప్రోనోటు బాకీ నిమిత్తం వాది మీమీద దావా దాఖలు చేసి వున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తము తే.27-01-2026 దికి వాయిదా వేసి వున్నారు. కావున వాయిదా రోజు ఉదయము 10.30 గంటలకు మీరు స్వతహాగాగాని, సంపూర్ణముగా సంజాయిషీ పొందిన అన్ని ప్రశ్నలకు ఉత్తరములు చెప్పగూడిన ప్లీడరు ద్వారా గాని పై కోర్టులో హాజరై ఆక్షేపణలు వున్నా యెడల తెలుపుకోవచ్చును. లేనియెడల పై విషయము మీ పరోక్షములో తీర్మానించబడును.

ఇట్లు,
చిల్లకూరు రఘునాథరెడ్డి
వాది తరపు న్యాయవాది.

క్రైం న్యూస్

లారీ ఢీకొని స్కూటరిస్ట్ మృతి



మృతుడు రామ్మూర్తి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు మండల పరిధిలోని, పోటు పాలెం కూడలి వద్ద లారీ ఢీ కొని స్కూటరిస్ట్ మృతి చెందిన సంఘ టన చోటు చేసుకుంది. రూరల్ ఎస్ఐ తిరుపతయ్య కథనం మేరకు మృతుడు రామ్మూర్తి (64) చిల్లకూరులో నివాసం ఉంటున్నాడు. పనుల నిమిత్తం పోటు పాలెం నుండి గూడూరుకు వస్తుండగా పోటుపాలెం జంక్షన్ వద్ద, అదే మార్గంలో చెన్నై నుండి నెల్లూరు వైపు వస్తున్న లారీ ఢీకొనడంతో రామ్మూర్తికి తీవ్ర గాయాలయ్యా యని తెలిపారు. మెరుగైన చికిత్స కోసం నెల్లూరు లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారన్నారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన మృతి చెందారన్నారు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారన్నారని తెలిపారు. కసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

వ్యక్తి ఆత్మహత్య



ప్రజాశక్తి - తిరుపతి సిటీ: మానసిక వేదనతో ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన శు క్రవారం తిరుపతిలో చోటు చేసుకుంది. ఈస్ట్ పోలీసులు కథనం మేరకు ఇంటీరియర్ డిజైనర్‌గా పని చేస్తున్న ఆక్బాల్ అమీర్(38) తిరుపతి, కొర్లగుంటలో నివాసం ఉంటున్నాడు. నూతన సంవత్సర సందర్భంగా తన భార్య సొంత ఊరు మదనపల్లెకు వెల్లిదని తెలిపారు. దీంతో మానసిక వేదనకు గురై, అమీర్ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. విషయం తెలుసుకున్న ఈస్ట్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని, మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి భార్యకు విషయం తెలియజేసి, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రుయాకు తరలించారు. మరిన్ని వివరాలు విచారణలో తేలాల్సి ఉందని, కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

రీ సర్వేతో భూ సమస్యలను పరిష్కరించుకోండి



ప్రజాశక్తి - రామచంద్ర పురం : భూ రీ సర్వేను రైతులు సద్వినియోగం చేసుకొని భూ సమస్య లను పరిష్కరించు కోవాలని తహశీల్దార్ మధుసూదన్ రావు సూచించారు. శుక్రవారం మండలంలోని రావిళ్లవారిపల్లిలో భూ సర్వేపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ రీ సర్వే నిర్వహించేముందు సంబంధిత రైతులకు నోటీసులు ఇచ్చి నిష్పక్షపాతంగా సర్వే నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. వివాదాస్పదమైన భూములకు సంబంధించి రెవిన్యూ రికార్డులను పరిశీలించి పరిష్కరించారు. రీ సర్వే త్వరగా పూర్తిచేయాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వ భూములు, కుంటలు, వాగులు, చెరువులను గుర్తించాలన్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమణ గురైతే, ఆక్రమణదారులకు నోటీసులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ అమృత, వీఆర్వోలు, నరసింహులు, రైతులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION) : GUDUR
I.P.No. 57 / 2025

Kaku Muthylaiah ...Petitioner
Vs
1. Aripineti Venkata Krishnaiah
2. Shaik Subhan
3. Aripineti Vijaya Bhaskar
4. Vendoti Chankrapani Reddy ....Respondents

జనరల్ నోటీసు

పై నెంబరున, పిటీషనరు తనని Insolvent గా తీర్మానించమని కోరుతూ పైన తెలిపిన కోర్టులో డెటార్ ఐ.పి.నెం.57/2025 ను దాఖలు చేసియున్నారు. సదరు ఐ.పి విషయమై ఎవ్వరికైన అభ్యంతరములు ఉన్న యెడల తే.30-01-2026 దిన ఉదయం 10.30 గంటలకు పైన తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపనులు తెలుపుకొనవలసినది ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఇట్లు,
చిల్లకూరు రఘునాథరెడ్డి
పిటీషనరు తరపు న్యాయవాది, గూడూరు.

పాకాల సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)
O.S.NO. 109 / 2025

ఆర్. త్యాగరాజులు నాయుడు ...వాది
Vs
బి. రాజశేఖర్ చౌదరి
తండ్రి లేట్ బి. హరినాథ్‌నాయుడు , కొనపరెడ్డిపల్లె, పాకాల పోస్టు, తిరుపతి జిల్లా. ....ప్రతివాది

ప్రతివాదికి నోటీసు

ఇందుమూలముగా తెలియజేయడము ఏమనగా మీపై వాది ప్రోనోటు బాపత్తు డబ్బు వసూలుకు దావా వేసియున్నారు. మీకు ఎలాంటి అభ్యంతరములు వున్న 27-01-2026 వ తేది ఉదయం 10.30 గం॥లకు పై కోర్టులో హాజరై తెలుపుకొనవచ్చును. లేని యెడల అభ్యంతరము లేనిదిగా పరిగణించబడును.

ఇట్లు,
జి. గురుస్వామి నాయుడు,
అడ్వకేట్, పాకాల.

IN THE COURT OF THE HON'BLE CIVIL JUDGE (JUNIOR DIVISION): VENKATAGIRI
E.A. No. 51 / 2023
E.P. No. 30 / 2021
O.S. No.196 / 2005

Between:
Pagadala Surendranath ...Petitioner/D.Hr.
AND
1. Tuma Munirathnam
2. Makani Rambabu
3. Avula Balaramaiah
4. Avula Krishnaiah ...Respondents/J.Drs.

To
1. Tuma Munirathnam, S/o Krishnaiah, C/o Makani Rambabu, R/o Market Street, Venkatagiri Town & Municipality, Tirupati district (earlier SPSR Nellore district).
2. Makani Rambabu, S/o Not Known, R/o Market Street, Venkatagiri Town & Municipality, Tirupati district (earlier SPSR Nellore district).

పైనెంబరు E.P.ని అందులోని 1వ మరియు 2వ respondents/J.Drs లపై తొలగించిన / dismiss చేసిన తేది: 07-12-2023 నాటి ఉత్తర్వులను తొలగించి / ప్రక్కన పెట్టి / రద్దుచేసి, పై E.P ని నడుపుకొనుటకు petitioner/D.Hr.కు అవకాశం కల్పించవలసినదిగా కోరుతూ petitioner/D.Hr పైనెంబరు E.A.ని దాఖలు చేసియున్నందున, ఏవైనా అభ్యంతరములు ఉన్నయెడల మీరు పై కోర్టులో తేది: 07-01-2026 న ఉదయం 10.30 గంటలకు హాజరై తెలుపుకోవలసినది. లేనియెడల కేసును మీ పరోక్షమున తీర్మానించబడునని తెలుసు కోవలసినది.

D. Nagamohan, B.A., B.L.,
Advocate for petitioner/D.Hr.
Venkatagiri, Tirupati district.

క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - క్యాంపస్ : ఉపాధ్యాయుల సంఘం ఎబిఆర్ఎస్ఎం 2026 ఆంగ్ల సంవత్సర క్యాలెండర్‌ను తిరుపతిలోని ఇండియన్ కలనరి ఇన్స్టిట్యూట్‌లో సునీల్ భాయ్ మెహత చేతుల మీదుగా శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహత మాట్లాడుతూ భారతదేశంలో గురువుకు పవిత్రమైన స్థానం ఉందని సమాజం గురువుని ఒక ఆదర్శవంతమైన వ్యక్తిగా భావిస్తుందని, తదనుగుణంగా నేటి ఆధునిక కాలంలో కూడా గురువులు అందరూ కూడా నైతిక విలువలతో కూడినటువంటి విద్యను విద్యార్థులకు అందించాలని సూచించారు. సంఘం జాతీయ కార్యదర్శి గుంత లక్ష్మణ్ మాట్లాడుతూ దేశంలో దాదాపు 15 లక్షల మంది సభ్యత్వం కలిగిన ఎబిఆర్ఎస్ఎం జాతీయ భావాలతో కూడిన అధ్యాపకుల సమూహంగా ఉందని తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులను భారతీయ సంస్కృతి, ఆచారాలు, సాంప్రదాయాలు, క్రమశిక్షణ, కష్టపడే మనస్తత్వం వంటి లక్షణాలతో పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎబిఆర్ఎస్ఎం జాతీయ అధ్యక్షులు ప్రొఫెసర్ నారాయణ లాల్ గుప్తా, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ గీతా బట్, కార్యదర్శి మహేంద్ర కపూర్, ఏపి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ వైవి రామిరెడ్డి, డాక్టర్ జి రాజశేఖర్, కోశాధికారి ప్రొఫెసర్ రాజశేఖర్, డాక్టర్ బాలసుబ్రమణ్యం, ప్రియవర్ధన బాబు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ



ప్రజాశక్తి -కోట : కోట మండలం, చెందోడు గ్రామపంచాయతీ పరిధిలో పచ్చదనం పరిశుభ్రత కింద, విద్యానగర్, చెందోడు గ్రామాలలో వీధులను శుభ్రపరచుట, మురుగు కాలువలను శుభ్రపరిచే పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు శుక్రవారం చెందోడు గ్రామానికి చెందిన ఎం.వి రావు ఫౌండేషన్ నిర్వాహకులు దుస్తులు పంపిణీ చేశారు. స్వర్గీయ విద్యాప్రదాత ముప్పవరపు వెంకటేశ్వరరావు, ఆదిలక్ష్మిల జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన ఎంవీ.రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా చెందోడు పంచాయతీ టీడీపీ నాయకులు బందెల రఘునాథ్, పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్‌లు పాల్గొని పంచాయతీ కార్మికులకు దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ మాట్లాడుతూ ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కార్యదర్శి విజయలక్ష్మి, రైతు భరోసా కేంద్రం ఇంచార్జ్ జి.మృదుల, గూడలి తెలుగుదేశం పార్టీ నాయకులు బూచి సుబ్రమణ్యం, ఏ.రాంబాబు,కే.ధనుంజయ పారిశుద్ధ్య కార్మికులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.


డిఆర్‌డబ్ల్యూలో ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు, డిఆర్డబ్ల్యూ మహిళా కళాశాలలో నెల్లూరు చిన్మయ మిషన్ వారి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. రాబోయే సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ పోటీలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ మనుమంతరావు తెలియజేశారు. విద్యార్థినిలు ఉత్సాహంగా పాల్గొని పలు రకాల ముగ్గులు వేశారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.

మద్దాలిలో రీ సర్వే పనులు ప్రారంభం

ప్రజాశక్తి -కోట : కోట మండలంలోని గూడలి,మద్దాలి, రుద్రవరం,చెందోడు,సిద్ధవరం గ్రామాల్లో పాట తహశీల్దార్ కటారి జె జె రావు ఆధ్వర్యంలో రీ సర్వే పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. శుక్రవారం మద్దాలి, మద్దాలి కండ్రిగ గ్రామాల్లో రీ సర్వే సర్వే పనులు కొనసాగాయి. ఇంతకుముందు రుద్రవరం గ్రామంలో రీ సర్వే లో భాగంగా తహశీల్దార్ భూమి పూజ చేపట్టడం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ రీ సర్వే పనుల నేపథ్యంలో సకాలంలో రైతులందరూ సహకరించి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్వేయర్ సుబ్బరాయుడు, మండల సర్వేయర్ గోపిరెడ్డి,పలు గ్రామాల సర్వేయర్లు సుబ్రహ్మణ్యం, రైతులు పాల్గొన్నారు.

బ్రహ్మం చౌదరికి ముక్కంటి ప్రసాదాలు




ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: రాష్ట్ర కమ్మ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేయబోతున్న టీడీపీ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నాదెండ్ల బ్రహ్మం చౌదరికి ఆ పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ యం.ఉమేష్ రావు శుక్రవారం ముక్కంటి తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని అందించి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. చిత్తశుద్ధికి మారుపేరు బ్రహ్మం చౌదరి అని కొనియాడారు. పలువురు బీసీ విభాగం నేతలు పాల్గొన్నారు.

ఆంగ్ల నూతన సంవత్సరాది సందర్భంగా ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు



ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ఆంగ్ల సంవత్సరాని పురస్కరించుకొని నగరి నియోజకవర్గ శాసనసభ్యులు గాలి భానుప్రకాష్‌ను పుత్తూరు పట్టణ తెలుగుదేశం నాయకులు ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు పట్టణ టీడీపీ అధ్యక్షుడు జి.జీవరత్నం నాయుడు, ప్రధానకార్యదర్శి ఎన్.ఎన్.ధనపాల్, పుత్తూరు మున్సిపల్ మాజీ ఛైర్మన్ బి.ఆర్.యుగంధర్, టీడీపీ నాయకులు విక్కీ యాదవ్.బి.ఆర్.మురళీకృష్ణ, బి.ఎస్.హరి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు



ప్రజాశక్తి- కోట : గూడూరు ఎమ్మెల్యే టిడిపి కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా కోట మండలం, కర్లపూడి పంచాయతీకి చెందిన టిడిపి యువ నాయకులు కర్లపూడి రాంబాబు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా కర్లపూడి రాంబాబు మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో విలీనం చేయడం సంతోషదాయకంగా ఉందన్నారు. దళిత ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్‌ని నమ్ముకున్న గూడూరు నియోజకవర్గ ప్రజలకు అండుబాటులో ఉండేవారని తెలిపారు.

పదవ తరగతి విద్యార్థుల తరగతుల తనిఖీ



ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థుల మేధస్సు వంద రోజుల్లో మెరుగుపడాలని మండల విద్యాశాఖ అధికారి ముని సుబ్రమణ్యం ఆకాంక్షించారు. రోజువారీ ప్రణాళికతో ప్రధాన సబ్జెక్టులపై ఏకాగ్రత పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రంలోని కలివెట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పదో తరగతి విద్యార్థులకు వందరోజుల కార్యాచరణలో భాగంగా బయాలజీ పరీక్ష నిర్వహణను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పదిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రథమ ద్వితీయ స్థానాలకు తీసిన రావడానికి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం



ప్రజాశక్తి - రామచంద్రపురం : మండలంలోని కుప్పం బాదూరు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్‌లో శుక్రవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 65 మంది బ్యాంకు ఖాతాదారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, డాక్టర్ అగర్వాల్ కంటి వైద్యశాల సంయుక్తంగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఖాతాదారుల ఆరోగ్య సంరక్షణకే వైద్య శిబిరం నిర్వహించామన్నారు. ఈ శిబిరంలో డాక్టర్ దొరై రాజ్ వైద్య పరీక్షలు నిర్వహించి, కంటి చూపు మెరుగుపడేందుకు ఐ డ్రాప్స్‌ను ఉచితంగా పంపిణీ చేశారు. తదుపరి వైద్య సేవల కోసం డాక్టర్ అగర్వాల్ కంటి వైద్యశాలకు సిఫార్సు చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, వైద్య సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

రహదారి భద్రతపై అవగాహన



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): 37వ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ ఆదేశాల మేరకు మోటార్ వాహనాల తనిఖీ అధికారిణి కె.అతికానాజ్ తిరుపతి నగర పరిధిలోని ఎస్విఎస్, టీటీడీకి చెందిన ఎస్వి ఓరియంటల్ హైస్కూల్లో 9, 10వ తరగతి విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. 16 సంవత్సరాలలోపు పిల్లలు వాహనాలు నడపడం వాహన చట్టం ప్రకారం నేరమని, హెల్మెట్ ధారణతో కలిగే ప్రయోజనాలను, రోడ్డుపై ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా పాటించవలసిన నియమాలను వివరించారు. రహదారి భద్రత వైద్యురాలు డాక్టర్ పూజవాణి ఉపాధ్యాయ మాట్లాడుతూ ప్రమాదం జరిగిన వెంటనే సహాయక చర్యలు, మానవ ప్రాణం విలువలను, వెంటనే స్పందించాల్సిన తీరును తెలిపారు. చంద్రయ్య, వే ఫౌండేషన్ అంకయ్య పాల్గొన్నారు.

రేపు లూయిస్ బ్రెయిలీ జయంతి



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఈనెల నాలుగో తేదీన అందులకు ఆశాజ్యోతిగా అక్షరాలను ఇచ్చిన లూయిస్ బ్రెయిలీ 217వ జయంతిని నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ది బ్లైండ్ ఆధ్వర్యంలో తిరుపతి నగర పరిధిలోని శివజ్యోతినగర్ లో ఉన్న అందుల శరణాలయంలో నిర్వహించనున్నట్లు నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ది బ్లైండ్ జనరల్ సెక్రెటరీ విజయ శేఖర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్రెయిలీ జయంతి వేడుకలకు ప్రజాప్రతినిధులను, అధికారులను ఆహ్వానించామని, ఈ సందర్భంగా అందుల శరణాలయంలో అందులకు కావలసిన సౌకర్యాలపై వినతులు సమర్పిస్తామన్నారు. బ్రెయిలీ జయంతి వేడుకలను పురస్కరించుకొని 2025 డిసెంబర్ 26, 27వ తేదీలలో అందులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేయబడుతుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ది బ్లైండ్ అధ్యక్షులు ప్రసాదరెడ్డి, కోశాధికారి నటరాజన్, మహిళా అధ్యక్షురాలు నాగపద్మలత, గణేష్, రమణమ్మ, సోమశేఖర్ పాల్గొన్నారు.

మండల కార్యాలయాలను సందర్శించిన ఆర్డిఓ



ప్రజాశక్తి - వాకాడు: జిల్లాల పునర్విభజనలో భాగంగా వాకాడు, చిట్టమూరు మండలాలను సూళ్లూరుపేట ఆర్డీవో కిరణ్మయి మొదటిసారిగా శుక్రవారం వాకాడు మండలానికి విచ్చేసి తహశీల్దార్ కార్యాలయాన్ని, మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్డీవోకు, మండల అభివృద్ధి అధికారి సాయి ప్రసాద్, తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్, డిప్యూటీ తహశీల్దార్ సయ్యద్ రఫీలు స్వాగతం పలికారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోను వాకాడు మండల వివరాలడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వ విధానాలు నేరుగా ప్రజలకు చేరవేసే బాధ్యతను తీసుకోవాలని పేదవారికి సహాయం చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఎంఈఓలు ఆనంద్ బాబు, నసీం ఆలీ, పంచాయతీరాజ్ ఏఈ కిరణ్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్ యాదవ్, వీఆర్వో శ్రీనివాసులు, కార్యాలయాల సిబ్బంది ఆర్డీవోకు శుభాకాంక్షలు తెలిపారు.

విశ్రాంత ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ



ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం నూతన క్యాలెండర్‌ను నగరి శాసనసభ్యులు గాలి భాను ప్రకాష్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు టి.గుణశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ టి.కుప్పయ్య, గౌరవ అధ్యక్షులు కెవి యుగంధర్ రాజు, కోశాధికారి ఎం. రామలింగం, రాష్ట్ర కార్యదర్శి ఎస్ కృపావరమ్మ , జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎం.రవిశంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ.వి.వెంకట్రామయ్య, వైస్ ప్రెసిడెంట్ ఎస్ .లోకేశ్వరి, పి.మాలిని దేవి, సెక్రటరీ ఎ.రామచంద్ర రాజు,టీవీ రమేష్,ఎస్.అరుణాచలం రెడ్డి, ఈసి మెంబర్స్ రామ్మూర్తి రాజు,భాస్కర్, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) 2026 నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్లను శుక్రవారం మండల అధ్యక్ష, కార్యదర్శులు రామచంద్రయ్య, మునిశేఖర్‌ల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయం ఆవరణలో మండల విద్యాశాఖ అధికారులు రవీంద్రనాథ్, ముని సుబ్రమణ్యంలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ సమిష్టి కృషితో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు యువశ్రీ మురళి, లక్ష్మయ్య, జగన్నాధం, గజేంద్ర, నల్లపాటి సురేష్, వెంకటేష్, నాదెండ్ల మురళి, పవన్, జగన్నాధం, సుబ్రమణ్యం, రమణయ్య, లీలా ప్రసాద్, మీర్జాన్ బీ, అనిత, జ్యోతి, హరిత, రత్నకుమారి, ప్రవీణ, మాధురి, నాగరాజు, సుమన్ రావు, వినోద్, వేణుగోపాల్, రఘు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ డైరీ, క్యాలెండర్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి - వరదయ్యపాలెం: రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) వరదయ్య పాలెం మండల శాఖ ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్లను మండల విద్యాశాఖ అధికారులు సరస్వతి, గున్నయ్యలచే స్థానిక ఎమ్మార్సీ ఆవరణలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు సమన్వయంతో ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణయ్య మాట్లాడుతూ సంఘాల బలోపేతానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములై మన సమస్యల పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పూడి శ్రీనివాస్ యాదవ్, పామంజి సూరిబాబు జిల్లానాయకులు వెంపళ్ల చిన్నయ్య, చెంగయ్య, శ్యాంసుందర్, ముజీబ్, గోకుల కృష్ణ, సుబ్బరామయ్య, శివ, రవిబాబు, మోహన్ రావు, శ్రీనివాసరావు, అప్పారావు, సుగుణ, సురేఖ, వెంకట నాయుడు నాగరాజు, దుర్గారావు, ద్రాక్షాయని, తదితరులు పాల్గొన్నారు.

ధ్యానం ఒత్తిడికి విరుగుడు

ప్రజాశక్తి - క్యాంపస్ : తిరుపతి, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం యోగోద సత్సంగ ధ్యాన కేంద్రం, తిరుపతి సంయుక్త ఆధ్వర్యంలో "ధ్యానం: ఒత్తిడి, ఆందోళన మరియు కలవరానికి విరుగుడు" అనే అంశంపై ప్రత్యేక ఉపన్యాసాన్ని ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అతిథిని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్.రజని సభకు పరిచయం చేశారు. ఈ కార్యక్రమానికి యోగోద సత్సంగ సమాజం, రాంచీ ఉపాధ్యక్షులు స్వామి స్మరణానంద ముఖ్య అతిథిగా పాల్గొని ఉపన్యాసం అందించారు. ఆయన మాట్లాడుతూ ధ్యానం ఒత్తిడి, ఆందోళన, కలవరానికి ఉత్తమమైన విరుగుడని, ధ్యానం ఆత్మకు ఆహారం వంటిదని తెలిపారు. ధ్యానం ద్వారా శాశ్వత ఆనందాన్ని పొందడంతో పాటు సచ్చిదానందం అనుభూతిని పొందవచ్చన్నారు. ఆత్మను పోషించుకోవడానికి ధ్యానం అత్యవసరమని, ప్రతి ఒక్కరూ తనలోని దైవత్వాన్ని అనుభవించగలరని తెలిపారు. విద్యార్థులు మంచి జీవితం కోసం క్రమం తప్పకుండా ధ్యానం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ కె. ఉష, అధ్యాపకులు, విద్యార్థులు, ఇతరులు పాల్గొన్నారు.